Regd. No: H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 22-4-1977

Phones Office 990
Resi 606
గ్రొత్త డిజైనులు కోరుకొనువారికి
మఫత్‌లాల్
గ్రూప్ మిల్స్ షో రూం
ట్రంకురోడ్డు - నెల్లూరునకు
విచ్చేయండి.
అనుమతిపొందిన
తొండెపు బ్రదర్సు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 15

ప్రసిద్ధిపొందిన
భారత్
టెలివిస్టా టెలివిజన్లను
అమర్చుకొనుటకై
మాతో సంప్రదించండి.
ఫోన్ : 985
ఏ. బి. టెలివిజన్
జిల్లాకోర్టు ఎదురుగా
నెల్లూరు.

# ముసలయ్య వైదొలగకుంటే రాష్ట్రకాంగ్రెస్‌లో ముసలమే!

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఈ నెలాఖరకు ఏర్పాటు చేయబడింది (ఏప్రెల్ 29). అదే రోజున కాంగ్రెసు శాసనసభాపార్టీ సమావేశం కూడా ఏర్పాటు చేయబడటం ముదావహం. వాస్తవానికి ఈ సమావేశాలు ఎన్నికల అనంతరం గత మాసంలోనే ఏర్పాటు

**మా హైదరాబాదు విలేఖరి**

చేయబడవలసింది. ఇప్పటికైనా సమావేశాలను ఏర్పాటుచేసి, కొంత చిత్తశుద్ధిని కాంగ్రెసు నాయకులు ప్రదర్శించినందుకు సంతోషం!

కాగా, ఎన్నికల అనంతరం ఢిల్లీలో జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో జరిగిన వాదోపవాదాలు, ద్యోతకమైన తీవ్ర అభిప్రాయభేదాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాష్ట్ర కాంగ్రెసు సంస్థను పునర్నిర్మాణంచేసి బలీయమైన సంస్థగా రూపొందించవలసిన అవసరమున్నదని పలువురు కాంగ్రెసువాదులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ విషయాన్ని పెద్దల దృష్టికి తేవడానికి సభ్యులు ఇప్పటికీ కూడా వెనకాడుతున్నారు. ఇందుకోసం ముందుకు రావడానికి ఎవరూ కూడా సాహసించడంలేదు. సాహసం లేక కొందరు, సాహసించి ముందుకు వచ్చినా ఏమి ప్రయోజనమని మరికొందరు, నిస్పృహను వెల్లడిస్తున్నారని రాజకీయ వర్గాలలో భావిస్తున్నారు. అంతకంటే, జనతాపార్టీలో చేరడమేమేలనే అభిప్రాయం కూడా వినిపిస్తున్నది. ఈ విధంగా ఒకరి మీద వకరు వంతులు వేసుకు చూస్తే, కాంగ్రెసువాదులు తమలోని బలహీనతలను కప్పిపుచ్చుకోడానికే ఈ విధంగా కప్పదాట్లు వేస్తున్నారా అన్న సందేహం కలుగక మానదు.

ఏది ఏమైనప్పటికీ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో స్థిరచిత్తంతో పోటీచేయాలంటే కాంగ్రెసు సంస్థను బలిష్ఠమైన వ్యవస్థగా రూపొందించడం అవసరమని, ఈ పని ప్రస్తుత అధ్యక్షులుగానున్న శ్రీ తాడేపల్లి ముసలయ్య, తదితర కార్యనిర్వాహకుల వలన సాధ్యపడేదికాదన్న అభిప్రాయం కార్యకర్తలలో దృఢంగా నాటుకున్నది. అందువల్ల అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవకాంత బారువా రాజీనామాచేసి వారిస్థానంలో శ్రీ స్వరణ్ సింగును తాత్కాలిక అధ్యక్షునిగా నియమించినట్లే, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షపదవినుండి శ్రీ ముసలయ్య తప్పుకోవాలని, ఆయన స్థానంలో సమర్థుడయినవారిని ఎన్నుకోవాలని, యువతరం కాంగ్రెసు కార్యకర్తలు వాదిస్తున్నారు. రానున్న ప్రదేశ్ కాంగ్రెస కార్యవర్గ సమావేశంలో చర్చలు ఈ ధోరణిలో కొనసాగగలవని భావిస్తున్నారు. ఆనాటి సమావేశంలో అధ్యక్షపదవినుంచి శ్రీ ముసలయ్య తప్పుకొనకపోయినట్లయితే రాష్ట్ర కాంగ్రెసులో ముసలం తప్పదనికూడా కొందరు హెచ్చరిస్తున్నారు. ★

## మళ్లీ తెలంగాణా నినాదం!

వేర్పాటు ఉద్యమాల దుష్ప్రభావాలనుండి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నది. ప్రాంతీయ దురభిమానాలు మనసులనుండి ఇప్పుడిప్పుడే వైదొలగుతున్నవి. ఇటువంటి సమయంలో మళ్ళీ ప్రత్యేక తెలంగాణా నినాదం వినబడటం బాధ కల్గిస్తున్నది.

ప్రత్యేక తెలంగాణాకోర్కెను పునరుద్ఘాటిస్తూ తెలంగాణా ప్రజాసమితి 20 తేదీ తీర్మానించింది. జయప్రకాష్ చిన్నరాష్ట్రాల అనుకూలం కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌ను చీలగొట్టమంటున్న ప్రజాసమితి,జనతాప్రభుత్వం అపూర్వ కట్టుకొంటుందా?

## మోటారు సైకిళ్ళవారికి

ఆర్యా!

ఇటీవల మోటారు సైకిల్, స్కూటరు, విక్కి, మొపెడ్, మొదలగు వాహనములు నడుపువారు నిర్బంధముగా హెల్మెటు ధరించుట మొదలగు పెక్కు ఇబ్బందులకు లోనగుచున్నారు. సదరు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి న్యాయసమ్మతముగ పరిష్కరించుకొను సదుద్దేశ్యముతో అసోసియేషన్ స్థాపించినామని తెలియచేయుటకు సంతసించుచున్నాము.

ఈ అసోసియేషన్‌లో సభ్యులుగాచేరి మోటారుసైకిల్ రైడింగ్‌కి సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోండి.

ఇట్లు,


అడ్‌హాక్ కమిటీ మెంబర్లు

నెల్లూరుజిల్లా మోటారుసైకిల్ అండ్ స్కూటర్ రైడర్స్ అసోసియేషన్

15.1|5.22 F జేమ్సుగార్డెన్ - నెల్లూరు.

1) కె. శంకరరెడ్డి, బి. ఎ. బి. ఎల్. జేమ్సుగార్డెన్-నెల్లూరు. ఫోన్ : 14'6
2) ఎన్. పాండురాజ్, బి. ఏ. లక్ష్మీపురం - నెల్లూరు, ఫోన్: 149 & 828
3) బి. మోహన్‌రెడ్డి, ఎల్. ఎం. ఇ., మద్రాసుబస్టాండు గేటువద్ద - నెల్లూరు.
4) ఎస్. ఎస్. బి. రాంమోహన్‌రావు. బి. ఎస్‌సి., నెల్లూరు. ఫోన్ : 149
5) ఎం. వి. వి గుప్తా, ఎల్. ఐ. సి. ఏజంటు. నెల్లూరు, ఫోన్ : 1325
6) జి. వి. గుప్తారావు, గుప్తా సిల్వర్ ప్యాలెస్, నెల్లూరు ఫోన్ : 1106
7) పి. సత్యనారాయణ, బి. కాం., ఆంధ్రా బోటుమిల్, నెల్లూరు. ఫోన్ : 67
8) ఐ. బ్రహ్మారెడ్డి, బి. ఎ. బి. ఎల్. నెల్లూరు. ఫోన్స్ : 1013, 1058
9) చల్లపల్లి శ్రీనివాసరావ్, వప్పులవీధి - నెల్లూరు. ఫోన్ : 987 & 765
10) ఎన్. మల్లికార్జునరావ్, లక్ష్మీపురం - నెల్లూరు. ఫోన్ : 828
11) ఎడ్లపల్లి సుధాకర్, బాలాజి ఏజన్సీస్, నెల్లూరు. ఫోన్ : 1049 & 765

## రాజ్‌దూత్ స్కూటర్లు




★

అధునాతనమైన మార్పులతో ఇతర స్కూటర్లకన్న

★

★ ఎక్కువ హార్సుపవరు కలవి : 1. 75 హా. ప.
★ తక్కువ పెట్రోల్ ఖర్చు : 1 లీటరు 40-45 కి. మీ.
★ విక్రయం తదుపరి సర్వీసు : సుశిక్షణ పొందిన అనుభవజ్ఞులైన పనివారిచే చేయించబడును.
★ తక్కువ పెట్టుబడి : నెలసరి వాయిదాలపై చెల్లింపు పద్ధతులతో ఇప్పించగలము.
★ ధర తక్కువ : రూ 4,642 లు మాత్రమే.

అన్నివిధములైన టూల్సులతో నెల్లూరు డెలివరి.

గ్రామ్స్ : ఎస్కార్ట్ సేల్ Offi : Resi : ఫోన్స్ : 634, 1704

— వివరములకు —

మెసర్స్ గోల్డుఫీల్డ్సు

6, పాతపోస్టాఫీసు రోడ్డు - నెల్లూరు-3.

— ఆథరైజ్డ్ డీలర్సు —

నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు: అనంతపురం జిల్లాలకు.

# జిల్లాలో భూమి అభివృద్ధి బ్యాంకులే 277 లక్షల అప్పులు పంపకం చేశాయి!

రాష్ట్రంలోని భూమి అభివృద్ధి బ్యాంకి ప్రాంతీయ శాఖల్లో నెల్లూరు; నెల్లూరు ప్రాంతీయ శాఖ క్రింద నెల్లూరు జిల్లా – అప్పుల పంపకంలో ఫస్టు అని, నెల్లూరు ప్రాంతీయ శాఖ మేనేజరు శ్రీ రామతీర్థ చెప్పారు. మన ప్రాంతీయ శాఖ 5 కోట్ల 4 లక్షల రూపాయలు అప్పులివ్వగా, అందులో నెల్లూరు జిల్లా 277 లక్షలు పంపకం చేసింది. తాలూకా శాఖల్లో మాత్రం 42 లక్షలు పంపకంచేసి ఒంగోలు మొదటిదిగా వస్తుంది. 40 లక్షలు పంచి మన హరిశ్చంద్రారెడ్డిగారి నెల్లూరు బ్రాంచి రెండవస్థానాన్ని పొందింది.

5 కోట్ల 4 లక్షల పంపకం సరళి ఇదీ: ఈ మొత్తంలో 40 శాతం సన్నకారు రైతులు, బలహీన వర్గాలకు ఇచ్చారు. మైనర్ ఇర్రిగేషన్ పనులకు 128 లక్షలు, ట్రాక్టర్ల కొనుగోలుకు 114 లక్షలు, సన్నకారురైతుల అభివృద్ధి ఏజన్సీకి 30 లక్షలు, గొర్రెల పెంపకానికి 10 లక్షలు, సహకార సంయుక్త వ్యవసాయ సంఘాలకు 30 లక్షలు, పొగాకు సేద్యానికి 60 లక్షలు పంపకం చేయబడ్డాయి. తుపాను బాధితులకు నెల్లూరు జిల్లాలో 92 లక్షలు, ప్రకాశం జిల్లాలో 2[illegible] లక్షలు ఇచ్చారట.

ఈ రోజుల్లో అప్పిచ్చేవాడు దేవుడని, ఎగ్గొట్టేవాళ్లు ఎంతమాత్రం తీసుకునేవాళ్లకు కొరతేముంది?

### కరబల్లవోలులో ఆనం మంత్రి

వెంకటగిరి తాలూకా కరబల్లవోలు సమీపంలోవున్న ఉప్పువాగుకు అడ్డంగా 6 లక్షల 98 వేల ఖర్చుతో నిర్మించబడనున్న చెరువుకు చిన్న నీటిపారుదల మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి 13 తేదీ శంకుస్థాపన చేశారు. ఈ చెరువు క్రింద 800 ఎకరాలు స్థిరీకరణ ఆయకట్టుకు, 145 ఎకరాల అదనపు ఆయకట్టుకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ పాడిలేటి వెంకటప్పాయిరెడ్డి అధ్యక్షత వహించారు. నెల్లూరు రామిరెడ్డి, అల్లా కృష్ణయ్యగారలు ఉపన్యసించారు. మంత్రిగారు మాట్లాడుతూ వెంగళరావుగారి ముఖ్యమంత్రిత్వంలో ఎంతోకాలంనుండి వెనుకబడిపోయివున్న సోమశిల, గండిపాళెం, కావలి కనుపూరుకాల్వలపని చేపట్టబడి, నిర్మాణం చురుగ్గా సాగుతున్నదని చెప్తూ, ప్రజాసేవా కార్యక్రమాల్లో పార్టీలకతీతంగా వ్యవహరించాలని నొక్కి చెప్పారు.

ఈ సభ విశేషం మంత్రిగారు తప్ప, నిర్వాహకులందరూ జనతా పార్టీయులు కావటం; ఈ చెరువుకోసం కృషిచేసిన కాంగ్రెస్ రాజాగారలు సభను 'బహిష్కరించడం' విశేషం! రాజాగారలకు ఆహ్వానం ముందుగా రాలేదట; 13 తేదీ ఇచ్చారట; అందుకల్లనే అలిగారో, లేక జనతాపార్టీ కార్యక్రమం మధ్యలో మనం పోవడమెందుకనుకున్నారో తెలియదు! మరో విశేషం–మొన్న జనతాపార్టీ అభ్యర్థిగా పోటీచేసిన అల్లా కృష్ణయ్య కాంగ్రెస్ వాదివలె మాట్లాడటం; చెరువును మంజూరు చేసినందుకు ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి, వెంగళరావుకు ధన్యవాదాలు చెప్పారు. కాంగ్రెస్ టోపీ తీసేసి జనతా టోపీ పెట్టుకున్నా, మనుషుల్లో మనసుల్లో మార్పేముంటుంది?

కరబల్లవోలు కార్యక్రమానికి ముందు మంత్రి శ్రీ వెంకటరెడ్డి రాపూరు తాలూకా లికదవోలువద్ద పాత్రేపల్లికాల్వ జలాశయ పథకానికి శంకుస్థాపన చేశారు. 8 లక్షలు ఖర్చయ్యే ఈ చెరువు క్రింద 464 ఎకరాలు సాగవుతుందట.

. . .

ఉదయగిరి తాలూకా బిజ్జంపల్లి, కొండారెడ్డిపల్లి చెరువుల నిర్మాణానికి మంత్రి శ్రీ వెంకటరెడ్డి 12 తేదీ పునాదిరాయివేశారు. మొదటిదానికి 1 లక్ష 5 వేలు; రెండవదానికి 3 లక్షల 78 వేలు ఖర్చవుతుంది. రెంటిక్రిందా వరుసగా 650, 350 ఎకరాలు సాగవుతుంది. 1978 జూనైకి ఈ చెరువుల పని పూర్తిచేయగలమని చీఫ్ ఇంజనీరు శ్రీ మోహనరావు చెప్పారు. మంత్రిగారు పుల్లాయపల్లి వద్ద దున్నపోతువాగు స్కీముకుకూడా శంకుస్థాపన చేశారు.

మంత్రితోటి ఉదయగిరి శాసనసభ్యుడు శ్రీ పి. వెంకురామయ్య; ఎస్. ఇ. శ్రీ రామమోహనరావు ప్రభృతులు పర్యటించారు. బిజ్జంపల్లి, పుల్లాయపల్లి, దుత్తలూరు, జగదేవి, నరసపాడు, కొండారెడ్డిపల్లి వగైరా అన్ని గ్రామాల్లో మంత్రికి ఘనమైన స్వాగత సత్కారాలు లభించాయి.

### వెంకటగిరి విశ్వోదయులకు రెండునెలలుగా జీతాలులేవట!

వెంకటగిరి విశ్వోదయ కాలేజి లెక్చరర్లకు రెండునెలలుగా జీతాలులేవని, మరొక మూడునాలుగు నెలలదాకా జీతాలు వచ్చే అవకాశాలులేవని, దీనికంతా ప్రిన్సిపాల్ శ్రీ వై. వి. చలపతిరావు బాధ్యుడని కాలేజి పాలకవర్గ సభ్యులొకరు వ్రాస్తున్నారు. ఆయన చెప్పే కారణాలివి–

మేనేజిమెంటు కేసిన అంతర కలహాల వల్ల ప్రభుత్వం నేరుగా డి. ఇ. ఓ. ద్వారా లెక్చరర్లకు జీతాలు చెల్లిస్తూందట. అరు

–కొరవ 9 వ పేజీలో

### ఒకటో తేదీలోగా పరిష్కరించకుంటే....

ఉదయగిరి, ఉలవపాడు ఉపాధ్యాయ సంఘాలు నిరాహార దీక్షకు నోటీసులిచ్చాయి.


ఉపాధ్యాయ సమస్యలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. కోఆర్డినేషన్ సమావేశ నిర్ణయాలు అమలు జరగడంలేదు. విజ్ఞప్తులు నిరుపయోగమై పోతున్నాయి. ఉపాధ్యాయుల ఓర్పును పరీక్షిస్తున్నారు. మా అరు కనీసకోర్కెలు మే 1 తేదీలోగా పరిష్కరించకుంటే 3 తేదీ నుండి సమితి కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష ప్రారంభిస్తాం – అంటున్నది ఉదయగిరి సమితి ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ తీర్మానం.

సమితిలో అపరిష్కృతంగావున్న 16 సమస్యలను 30 తేదీ లోగా పరిష్కరించకుంటే మే 1 తేదీనుంచి నిరవధికంగా నిరాహారదీక్ష సాగించుటకు ఉలవపాడు ఉపాధ్యాయ సంఘం తీర్మానించింది.

పై అధికార్లు పరిస్థితిని నిరాహార దీక్షవరకు రప్పించ చేయకుండడం విజ్ఞతగా వుంటుంది.


రైతుమహాశయులకు నూతన కానుక

## ఎస్కార్ట్సు-335 4 వీలు డ్రైవు ట్రాక్టరు




దేశ ట్రాక్టర్ల చరిత్రలో ప్రగతి సాధించిన ఎస్కార్ట్సు కంపెనీవారిచే తయారుచేయబడిన 45 హార్సుపవరు ట్రాక్టరుతో సమానముగా పనిచేయు 35 హార్సుపవరు

4 వీలు డ్రైవు ట్రాక్టరు

4 చక్రములు సమబలము గలిగి అన్ని విధములైన నేలలలో వివిధమైన స్లిప్పింగు లేక ఎక్కువ పట్టుగలిగి పనిచేస్తుంది

★ 35 హార్సుపవరుకు కాగల డీజలు ఖర్చుతో మాత్రమే పనిచేయగలది
★ దృఢమైన బ్రేకులు గలది
★ సులభమైన స్టీరింగు గలది
★ పవరు సామర్థ్యము గలది
★ ఎక్కువ వేగముగల ట్రాక్టరుకై

సంప్రతించండి — ఆర్డరు ఇవ్వండి!

పై ట్రాక్టరు ప్రదర్శనలు 1-5-77 నుండి 8-5-77 వరకు నెల్లూరుజిల్లాలోను, 9-5-77 నుండి 16-5-77 వరకు కడప జిల్లాలోను వివిధ ప్రదేశములలో ఇవ్వబడును.

ఫోన్: ఆఫీసు: 634
నివాసం: 1704

గ్రామ్సు: 'ఎస్కార్ట్సేల్'

మెస్సర్స్ గోల్డ్ ఫీల్డ్స్

నెం. 6, పాతపోష్టాఫీసు రోడ్డు నెల్లూరు-524003.

# శ్రీ పెంచలనరసింహస్వామివారి దేవస్థానం

పెంచలకోన, రాపూరు తాలూకా, (నెల్లూరుజిల్లా)

## ఆహ్వానము

**30-4-77 తేదినుండి 4-5-77 తేది వరకు**

బ్రహ్మోత్సవములు జరుగును

2-5-77 తేది సోమవారం నృసింహ జయంతి (బంగారు గరుడసేవ)

3-5-77 తేది మంగళవారం ఉ॥ కళ్యాణం, సా॥ రథోత్సవం

కాన భక్తులెల్లరు విచ్చేయప్రార్థన.


... ఇట్లు భక్తజనవిధేయులు ....

ఆర్. రాఘవరెడ్డి బి. ఎ. (కార్యనిర్వహణాధికారి)

— ధర్మకర్తలు —

1. శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడు M. L. A. ఛైర్మన్, 2. శ్రీ డేగా నరసింహారెడ్డి B. Sc. 3 కలికి ఇందుమౌళీశ్వరరావు
4. శ్రీ సోమిసెట్టి నరసింహగుప్త, 5. శ్రీ వీరమాచనేని రాఘవేంద్రరావు బి. ఏ. 6, శ్రీ మేరిగ రామకృష్ణయ్య M. A.
7. శ్రీ బొల్లు పాండురంగయ్య

విద్యుద్దీపాలంకరణ, పుష్కలంగా మంచినీటివసతి, భోజనహోటల్, ఆర్. టి. సి. బస్సుల వసతులుకలవు.



స్వర్గీయ పల్లంపర్తి శ్రీనివాసులురెడ్డి

మంచిని పెంచి
మా హృదయాలలో
మల్లెల సువాసనలు వెదజల్లిన
మా ఆప్తబంధువు

## మల్లికార్జున ఏజన్సీస్

మార్కెటింగ్ మేనేజరు

# పల్లంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

6-4-77 తేది అకాలమృత్యువుకు గురియై బంధు
మిత్ర ఆప్తకోటిని అహర్నిశము మరపురాని
భావాలతో గుర్తుకుతెస్తున్న వారి ఆత్మకు
భగవంతుడు శాంతిని ప్రసాదించాలి!

పి. వెంకురెడ్డి, ఎ. అశోక్‌కుమార్‌రెడ్డి
పార్టనర్స్, మల్లికార్జున ఏజన్సీస్ అండ్ స్టాఫ్, నెల్లూరు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street.Nellore. (A. P.)